నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం ఆగస్టు 26, 2024 www.navatelangana.com

కరాటే తో దేహదారుఢ్యం పెంపు



మహబూబ్ నగర్ : కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శారీరక దేహధారుఢ్యంతో పాటు మానసికంగా ఎదగవచ్చని జీకే మాస్టర్ షోటో కాన్ కరాటే దూ ఇండియా ఫౌండర్ చీఫ్ జి.కృష్ణయ్య అన్నారు. జిల్లా కేంద్రం కుర్హిని శెట్టి కాలనీలో గల అక్షరస్కూల్‌లో జీకే షోటోకాన్ పట్టణ అధ్యక్షులు, మాస్టర్ రాజు ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జి.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని అన్నారు.కరాటే మాస్టర్ రాజు మాట్లాడుతూఈ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో 13 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రామకృష్ణ, పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవితం కృషి పుస్తకావిష్కరణ

నవతెలంగాణ -వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో ఆదివారం ప్రజాశక్తి ,నవతెలంగాణ ల మాజీ ఎడిటర్, సుందరయ్య విజ్ఞాన కేంద్ర ట్రస్ట్ చైర్మన్ వినయ్ కుమార్ అంబేద్కర్ జీవితం కృషి పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసినటువంటి రాజ్యాంగం నేటికీ మన ప్రభుత్వాలు పాటిస్తున్నాయని ఆయన రాసినటువంటి రాజ్యాంగం ద్వారా ఎంతోమంది బీదవారికి చదువులో ఉద్యోగాలలో మంచి అవకాశాలు లభించాయన్నారు. ఆయన కృషి పట్టుదల ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు ఆయన జీవితంలోని ముఖ్యమైనవి ఈ పుస్తకంలో ముద్రించబడ్డాయన్నారు. ఈ పుస్తకాన్ని అందరూ చదివి ఆయన దారిలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పుస్తకావిష్కరణలో సీపీఐ(ఎం) జిల్లా అధ్యక్షులు ఎండి జబ్బార్ పాల్గొన్నారు.

బ్లాక్ మనీ వైట్ వ్యాపారం..?

- భూముల విలువ పెంచితే రిజిస్ట్రీ ఫీజుల సంగతేంటి
- హైదరాబాద్ సమీప బాలనగర్, కల్వకుర్తిలో బహిరంగ మార్కెట్‌లో కోటీకి పైగా
- రియల్ భూములు సైతం ధరలు పెరిగే అవకాశం
- రిజిస్ట్రేషన్ ఫీజుల ధరలు తగ్గిస్తే... మేలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఒకో రకంగా భూములకు ధరలు ఉన్నాయి. ప్రొటెన్షియల్ ఏరియాను బట్టి రిజిస్ట్రేషన్ అధికారులు భూముల ధరలను నిర్ణయిస్తారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ పరిసర ప్రాంతాలు, ఇంటిస్థలాలకు ధరలు ఒక్కో విధంగా ఉంటాయి. హైదరాబాద్ సమీప ప్రాంతాలయిన కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్, బాలనగర్, జడ్చర్లలో ఎకరం రూ. రెండు కోట్లకు పైగానే ఉంటుంది.ప్రభుత్వం నిర్ణయించిన ధర కేవలం రూ. 40 లక్షలు మాత్రమే. జాతీయ రహదారులు, జిల్లాలను కలుపుతూ ఉండే రోడ్లు, శ్రీశైలం, కర్నూల్‌తో పాటు హైదరాబాద్ కర్నాటక, శ్రీశైలం వెళ్లే జాతీయ రహదారుల వెంట బహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నల్లమల ప్రాంతం అయిన అచ్చంపేట శ్రీశైలం రహదారి వెంట సైతం ఎకరం కోటీ పలకడం విశేషం. ఇటీవల శంషాబాద్ సమీపంలోని బాలనగర్, కోత్తూరు, షాద్‌నగర్‌లో ఎకరాకు రెండు కోట్లు ధర పలికింది. కర్నూల్, కర్నాటక సమీప ప్రాంతం అయిన గద్వాల, నారాయణపేట పట్టణ సమీపంలో ఎకరాకు రూ. 70 లక్షలకు పైగా ఉంది. అదే ప్రధాన నగరాలలో అయతే కోటీకి చేరింది. కల్వకుర్తి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ వనపర్తి, పెబ్బేర్, జడ్చర్ల, భూత్పూర్ వంటి ప్రాంతాలలోనూ.. రియల్ ఎస్టేట్ బాగా పుంచుకోవడంతో బహిరంగ మార్కెట్‌లో ధరలు మరింత పెరిగాయి.

బహిరంగ మార్కెట్‌లో ఎకరం భూమికి రూ.2 కోట్లు అయితే ప్రభుత్వం మాత్రం ఎకరాకు రూ. 50 లక్షలుగా నిర్ణయించింది. ప్రభుత్వ ధర రూ. 50 లక్షలైతే బహిరంగ మార్కెట్‌లో మాత్రం రెండు కోట్లకు పైగా పెట్టి ఖరీదు చేస్తున్నారు. ప్రభుత్వానికి మాత్రం రూ. 50 లక్షలకే ఫీజు చెల్లిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం భూముల ధర ఎకరాకు రూ. 75 వేలు చేసే అవకాశాలున్నాయి. ఇదే జరిగితే రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం పెంచుతోంది. ఇప్పుడున్న ఫీజుల ప్రకారం లక్షకు 7500లు వసూలు చేస్తున్నారు. విలువ పెరిగినా.. ఫీజులు పెంచకుంటే భారం పడదు. అయితే విలువ పెంచి రిజిస్ట్రీ ఫీజులు పెంచాలనుకుంటే సామాన్యులపై భారం పడుతుందని పలు రాజకీయ పార్టీలు, భూమి కోనుగోలు దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్లాక్ మని కల్గిన వారు భూముల ధరలు బహిరంగ మార్కెట్ కంటే పది రెట్లు అధికంగా పెట్టి కొనుగోలు చేస్తారు. కోటీ రూపాయల పెట్టి ఎకరా కొని ఐదు లక్షల ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రిజిస్ట్రేషన్ చేయిస్తారు. దీంతో నల్లదనాన్ని సులువుగా మార్కెట్‌లో మార్చుకునే అవకాశం ఉంటుంది. అయితే పేదలకు మాత్రం ఇది గొడ్డలి పెట్టులాంటిదని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

నాగర్‌కర్నూల్ జిల్లాలో 1,26,549 ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. నారాయణపేటలో 1,38,267 ఎకరాలు, గద్వాలలో 2,58,901 ఎకరాలు, మహబూబ్‌నగర్‌లో 1,76,474 ఎకరాలు వనపర్తి జిల్లాలో 2,41,726 ఎకరాల సాగు భూములున్నాయి.ఉమ్మడి జిల్లాలో ప్రతి ఏటా 10 శాతం భూములు క్రయ విక్రయాలు జరుగుతూ ఉంటాయి. పట్టణాలు, మున్సిపాల్టీలు ,గ్రామాల సమీపంలో సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిర్మాణాల కోసం ప్లాట్లు కొని అమ్ముతుంటారు. రియల్ ఎస్టేట్ బాగా పెరిగిపోతున్న తరుణంలో భూముల ధరలు పెరిగితే ఎవరికి ఎటువంటి అభ్యంతరం ఉండదు. అయితే రిజిస్ట్రేషన్ ఫీజులు మాత్రం ఈ ప్రాంత ప్రజల ఆర్థిక స్థోమత ఆధారంగా నిర్ణయించాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

బహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు ప్రభుత్వం నిర్ణయించిన భూముల ధరలతో పోల్చితే అధికంగా వ్యత్యాసం ఉంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం మార్కెట్‌లో విలువలకు అనుగుణంగా భూముల ధరలు పెంచాలని నిర్ణయించింది. భూముల ధరలను పెంచి అదే స్థాయిలో రిజిస్ట్రేషన్ ఫీజులను పెంచితే సమాన్యులు,చిరుద్యోగులకు ఫీజుల భారం తడిసి మోపెడవు తోంది.సాగు భూములతో పాటు రియల్ భూములను బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధరలకు అనుకూలంగా కొనుగోలు చేస్తారు. రిజిస్ట్రేషన్ మాత్రం నిర్ణయించిన ధరలకే చేయించుకుంటారు.రియల్ ఎస్టేట్ భూములు రియల్ భూములకు ధరలు పెంచడంలో ఎవరికి ఎటువంటి అభ్యంతరం లేదు. అయితే రిజిస్ట్రేషన్ ఫీజులు పెంచి సామాన్యులను ఇబ్బంది చేయరాదని పలు పార్టీలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

ప్రజల ఆర్థిక స్థోమతను బట్టి రిజిస్ట్రేషన్ ఫీజులు ఉండాలి.

ఉమ్మడి జిల్లాలో రియల్ వ్యాపారం బాగా పెరిగింది. సాగు భూముల క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం భూముల విలువ పెంచితే ఎవరికి ఏలాంటి అబ్యంతరం లేదు. అయితే రిజిస్ట్రీ ఫీజులు పెంచడం వల్ల పేదలకు ఇబ్బందుల తప్పవు.

కొడిదల రాము, రియల్ ఎస్టేట్

ప్రభుత్వం నిర్ణయం ఇంకా రాలేదు.

తెలంగాణ ప్రభుత్వం భూముల విలువ పెంచాలన్న నిర్ణయం ఇంకా రాలేదు. ముఖ్యంగా భూమలు ధరలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతుంది. నల్ల, ఎర్ర, జాతీయ రహదారులు, గ్రామ మున్సిపాల్టీల సమీపంలో ఉండే భూములకు విడివిడిగా ధరలు నిర్ణయిస్తారు.ఆ ప్రకారమే మనం నిర్ణయించిన ధరల ప్రకారం రిజిస్ట్రీ చేయాల్సి ఉంటుంది.

ఎంఆర్ఓ, నాగర్‌కర్నూల్

గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రావాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో ఆదివారం 5వ అంతర్ జిల్లా బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ 2024 టొర్నమెంట్ కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పతాకం ఆవిష్కరించారు. వివిధ జిల్లాల కు చెందిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ చేయగా, క్రీడాకారుల చేత గౌరవ వందనం స్వీకరించి బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా వ్యవహారాలు సలహాదారు ఎపి జితేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా వ్యవహారాల సలహాదారు ఎపీ జితేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఎస్ పి వెంకటేష్, డివైఎస్ఓ శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జాకేర్ అడ్వకేట్, ప్రధాన కార్యదర్శి నసారుల్లా హైదర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు రోజుకు కూలి రూ 600 ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని ఆ వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని రోజు కూలి 600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం చిన్న చింత కుంట మండలం అమ్మాపూర్ లో కూలి పోరా టం కరపత్రం పంపిణీ చేశారు. గ్రామంలో గ్రామీణ శ్రామికుల సర్వే నిర్వహించారు.కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భగవంతు, మండల నాయకులు డీ కుటుంర్తి చంద్రకళ ,దాసు, గొల్ల అంజన్న పాల్గొన్నారు

బీసీ గురుకుల పాఠశాల సందర్శన

నవతెలంగాణ - జడ్చర్ల



మహాత్మ జ్యోతిబాపూలే నవాబ్ పేట్ బీసీ గురుకుల పాఠశాలను బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్ సందర్శించారు. బాదేపల్లి పట్టణం లోని పెద్ద గుట్ట దగ్గర గల మహాత్మ జ్యోతిబాపూలే నవాబ్ పేట్ బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్న బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఓకే హాల్లో హాస్టల్ గది, డైనింగ్ హాల్, రెండు తరగతి గదులు నిర్వహిస్తుండడం వల్ల విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కిటికీలకు రెక్కలు బిగించకపోవడంతోపాటు, ఫ్యాన్లు కూడా పనిచేయ కపోవడం వల్ల విద్యార్థులు దోమకాటుకు గురవుతున్నామని, సరిగా నిద్ర పట్టడం లేదని బాధపడు తున్నారని తెలిపారు.ప్రభుత్వం గురుకుల పాఠశాల నిర్వహణపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గురుకుల పాఠశాలలకు సొంత భవనాలను, మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీసేన మండల ప్రధాన కార్యదర్శి గొడుగునర్సిములు,ఎమ్మార్పీఎస్ నాయకులు బీమ్ రాజ్, శివశంకర్,కావాలి రాములు,వెంకటేష్, మల్లె బోయిన్ పల్లి గోపాల్,శివ రాములు పాల్గొన్నారు.

బీసీల ఆరాధ్యుడు బీపీ మండల్



నవతెలంగాణ - మహబూబ్ నగర్

బీసీల ఆరాధ్యుడు బీపీ మండల్ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఆదివారం బీపీ మండల్ జన్మదిన సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బీపీ మండల్ ఫోటోకు పూలమాలలు వేసి వివిధ బీసీ కుల సంఘ అధ్యక్షులు, నాయకులు, అభిమానులు ఘనంగా జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్,కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, ముదిరాజ్ సంఘంనాయకుడు గంజి ఆంజనేయులు, సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, బిసి జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు అశన్న ముదిరాజ్, రజక సంఘం జిల్లాఅధ్యక్షుడుపురుషోత్తం, రజక సంఘం జాతీయ దోబీ కన్వీనర్ నిమింటి శ్రీనివాసులు, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం అధ్యక్షుడు బాలచందర్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ మహబూబ్నగర్ కో కన్వీనర్ రుద్రారం సత్యం, బీసీ సమాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : బీసీలు మండల్ భావజాలం తో మమేకం కావాల్సిన అత్యంత అవసరం ఉందని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. జడ్చర్ల పట్టణంలోని అంబెద్కర్ చౌరస్తా లో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా బీపీ మండల్ 106వ జయంతిని నిర్వహించారు.కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బాదిమి శివకుమార్, అశోక్ యాదవ్, కోడ్గల్ యాదయ్య,అయ్యన్న రేణుకమ్మ, ప్రణీల్ చందర్,శ్రీకాంత్ చందర్,అయ్యన్న ఆలూరి శశికిరణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్య దగ్గుల బాలరాజ్, పరమ టయ్య,జంగయ్య, బాగి కృష్ణ యాదవ్, రాఘవేంద్ర ముదిరాజ్, బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సిములు, బీమ్ రాజ్ వెంకటేష్, గోపాల్, చాపల శ్రీను శివశంకర్, రాము పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలో గుండ్లపోట్లపల్లి గ్రామానికి చెందిన దార బాలయ్య(58) అనారోగ్యంతో మరణించారు. దార బాలయ్య మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి సంతాపం తెలిపారు. దార బాలయ్య అంత్యక్రి యల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5వేలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దార రమేష్,సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి మాడేమోని శ్రీను, గోపాల్, దార ఆంజనేయులు, లక్ష్మయ్య, బాల్ నర్సయ్య, ఆంజనేయులు,యాదగిరి,శ్రీను,నాగరాజు,శేఖర్ సత్తయ్య యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో విధ్వంసం :ఎమ్మెల్యే

నవ తెలంగాణ మహబూబ్ నగర్

దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పైన మండిపడ్డారు. ఆదివారం పదోన్నతి పొందిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సమ యంలో అందరిలోను స్పూర్తిని నింపి, ముందుండి ఉద్యమాన్ని నడిపించిన వారిలో మీరు ముందు వరుసలో ఉన్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఎన్నో ఆశలు ఆకాంక్షలు పెట్టుకుని ఉద్యమం లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాకారం చేసుకున్నారని, కానీ విద్య, వైద్యం, ఉపాధి అటకెక్కింది అని, ఆంధ్ర కాంట్రాక్టులకే నిధులు మళ్ళించారని ఆయన ఆరోపించారు. కానీ మార్పు కోరి ప్రజా ప్రభుత్వ అవసరం తెలుసు కున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవడానికి ఎంతో కష్టపడ్డారని, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే విధంగా అభివృద్ధి లో ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే పదోన్నతులు పొందిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీఈఓ రవీందర్, కృష్ణమోహన్,రాఘవరెడ్డి,జగన్‌మోహన్‌గౌడ్, వేణుగోపాల్, లక్ష్మణ్ యాదవ్, వడ్డెన్న , రమేష్ బాబు,సుధాకర్‌రెడ్డి, పీర్‌మహ్మద్ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.



29న జడ్చర్ల కమిషనర్ కార్యాలయం ముట్టడి


నవతెలంగాణ- జడ్చర్ల



మున్సిపల్ కమిషనర్‌పై చర్యతీసుకోపోతే 29న జడ్చర్ల కమిషనర్ కార్యాలయం ముట్టడి చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు.ఆదివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కావేర మ్మపేట చౌరస్తాలో నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లాప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ గత 21 రోజులుగా మున్సిపల్ కమిషనర్ పై చర్య తీసుకోవాలన్నారు. స్థానికంగా ఆయన పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని నిరసనలు, ధర్నాలు, పలు రూపాల్లో ఆందోళన తెలియజేస్తున్న కమిషనర్‌కు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యహరిస్తున్నారని తెలిపారు.కనీసం చర్చలు జరిపి ఆయన పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా కార్మికులను రెచ్చగొడుతూ, బెదిరింపులకు పాల్పడుతూ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేశ్ ను తొలగించానని, పదిమంది కార్మికులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నానని తెలిపారు. కమిషనర్ రాజయ్యను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం సీఐటీయూ మండల కన్వీనర్ టి సత్తయ్య మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ కార్మికుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ నగేష్ ను తక్షణమే బదిలీ చేయా లన్నారు. మున్సిపల్ కమిషనర్ పై క్రమ శిక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళా కార్మికుల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజా సంఘాల వారు మున్సిపల్ కార్మికుల పోరాటానికి సంఘీ భావం తెలపాలన్నారు. సమస్యలు పరిష్కరించి,కమిషనర్‌పై ఒత్తిడి తేవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ ,అధ్యక్షులు మహేష్, కేశవులు, కృష్ణా,సాగర్, నరసింహులు,, రమేష్,యాదయ్య ఆంజనేయులు, విజయ్, వినోద్, అంజమ్మ ,యాదమ్మ, సరూప ,దేవమ్మ లక్ష్మమ్మ ,శివ, భీమమ్మ ,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్య ఉత్తమ జీవితం 'మౌంట్ బాసిల్ లక్ష్యం '

- ఉమ్మడి జిల్లాలోనే నెంబర్ పాఠశాల
- 2016 నుండి నేటి వరకుఉన్నతమైన విద్య అందిస్తూ ముందుకు
- తక్కువ ఫీజులతో కార్పోరేటు వైద్యం అందుబాటులో
- ఐఐటి వంటి రంగాలలో రాణించాలనే లక్ష్యం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

అత్యంత వెనకబడిన ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఐఐటి వంటి రంగాలలో ప్రవేశానికి ఉత్తమ శిక్షణ ఇవ్వడం, తక్కువ ఫీజులతో కార్పోరేట విద్య అందించడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్న మౌంట్ బాసిల్ పాఠశాల విజ్ఞాన ప్రపంచాన్ని చాటిచెప్తూ... విద్యారంగంలో దూసుకెళ్తుందనడంలో అతిశయోక్తి లేదు. ఉమ్మడి జిల్లాలోనే ఉత్తీర్ణతలో నెంబర్ వన్ సాధిస్తున్న పాఠశాల మరింత అభివృద్ధికోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సమాజంలో పౌరులు ప్రతి ఒకరు సహకరించాలని పాఠశాల యాజమాన్యం కోరుతోంది. 2016న మొదట స్టేట్ సెలబస్‌తో మొదలైనా మౌంట్‌బాసిల్ విద్యాసంస్థ. ఆతర్వాత 2018 సెంటర్ సెలబస్ బోధనకు అనుమతులోచ్చాయి. అంచెలంచెలుగా ఎదుగుతూ...నేడు 2024 విద్యాసంవత్సరంలో 2228 మంది విద్యార్థులతో పాఠశాల దినదిన ప్రవర్ధమానం చెందుతోంది. 6,7 తరగతుల నుండే పౌండేషన్, 8,9,10 కి జెఇఇ, మేయిన్స్ నీట్‌కు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ప్రైయమరీ కరిడేపాత్ మ్యాజిక్ ఇంగ్లీష్ కోర్సు బాష పెంపుదల కోసం కృషి చేస్తున్నారు. ప్రతి శనివారు పాఠశాలలో ప్రత్యేక ప్రోగ్రాములను ఏర్పాటు చేస్తున్నారు. ఫైర్, ట్రాపిక్ వంటి విషయాలలో ఆయా రంగాల వారి చేత పిల్లలకు సంపూర్ణ అవగహన కల్పిస్తున్నాం. ఎస్ఎస్ఎం తో పాటు ఇతర రంగాల వారి చేత పిల్లలకు మోటివేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పిల్లలో దాగి ఉన్న విజ్ఞానాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. ఏయిర్‌ఫోర్సు, నేవీ వంటి రంగాలలో సైతం వీరికి అవగహన కోసం నైపుణ్యం కల్గిన నిపుణుల చేత అవగహన కల్పించేందుకు కృషి చేస్తున్నాం. ముఖ్యంగా సోసైటీలో ఎలా ఉండాలో తెలిసేలా వారికి తెలియ చేస్తున్నారు. సభ్య సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దబడేలా చర్యలు తీసుకుంటున్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదిలో మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణత సాదించి జిల్లాలోనే పాఠశాలను ఉన్నత స్థానంలో నిలబెట్టారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 3 నుండి 10 వతరగతి విద్యార్థులకు ఫీజులో 50 రాయితీ ఇవ్వడం వీరి ప్రత్యేకత అని చెప్పవచ్చు. ఏ పండుగా వచ్చిన కులమతాలకు అతీతంగా ఆయా పండగల ప్రత్యేకతలను తెలియ చేస్తూ... సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. చదువుతో పాటు సంస్కృతిక కార్యక్రమాల ద్వారా వారి మెదోసంపదను వెలికి తీసేలా చర్యలు తీసుకుంటున్నారు.

పాఠశాల ప్రత్యేకతలు : ఎటువంటి కాలుష్యం లేకుండా పట్టణాలకు దూరంగా విద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఎతైన ప్రాంతంలో సువిశాలమైన మైదానంతో కూడిన 6 ఎకరాల స్థలంలో పాఠశాల నిర్మాణం చేయడం విశేషం. ముఖ్యంగా విశాలమైన తరగతి గదులు హాస్టల్ వసతి సైతం ఇక్కడ ఉంది. వెలుతురు గాలి వచ్చేలా పాఠశాల నిర్మాణం చేయడం ఉత్తమ ఉపాధ్యాయుల చేత బోధన, పిల్లలకు ఏ ఇబ్బందులు రాకుండా జాగ్రతలు తీసుకునే సిబ్బంది ఇక్కడ ఉంటారు.

పిల్లలలో దాగి ఉన్న విజ్ఞానాన్ని వెలికి తీస్తున్నాం.

ఇక్కడ పిల్లలో దాగి ఉన్న విజ్ఞానాన్ని వెలికి తీయడానికి శత విధాలుగా కృషి చేస్తున్నాం. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇస్తున్నాం. పేద విద్యార్థులకు 30 శాతం మందికి ఫీజు మినహాయింపు ఉంటుంది.ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తున్నాం. జాతీయ స్థాయి ఆటల పోటీలకు వీరిని సిద్ధంచేస్తున్నాం. ఐదు వేల పుస్తకాలతో పెద్ద గ్రంథాలయం ఉంది. 4 ల్యాబ్‌లున్నాయి.యూకేజీ నుంచి పది వరకు సిబిఎస్ఇ సెలబస్, ఐఐటి , నీట్, ఒలంపియాడ్ పౌండేషన్ మా ప్రత్యేకతలు. ఉత్తమ విద్యను అందించి ఉన్నతమైన పౌరులుగా తీర్చి దిద్దడమే ఏకైక లక్ష్యం.

సోమశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, మౌంట్‌బాసిల్ పాఠశాల

కన్నతల్లిని కడతేర్చిన కొడుకు

నవతెలంగాణ-గండీడ్



మద్యం మత్తులో కన్నతల్లిని కుమారుడు కడతేర్చిన సంఘటన మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండీడ్ మండలంలోని సల్కర్ పెట్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందినటంకార వెంకటమ్మ (55). ముంబై నుండి గ్రామానికి వచ్చి కొడుకుతో జీవనం కొనసాగించేదని, కుమారుడు మద్యానికి బానిసై ఇల్లు అమ్మిన డబ్బు కోసం తరచూ తల్లిని చిత్రహింసలకు గురిచేసేవాడు.శనివారం రాత్రి తల్లితో గొడవ పడి,తాగిన మైకంలో తాగొద్దని వాదించిన తల్లిని శనివారం తెల్లవారుజామున ఇనుప రాడ్ తో తలపై కొట్టి అతి కిరాతకంగా గొంతు కోసి హతమార్చాడు.మృతదేహాన్ని తీసుకొని పక్కనే ఉన్న వెంకట్ రెడ్డి ప్లాట్ లో పడేశారని స్థానికులు తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న సీఐ గాంధీ నాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.మృతదేహాన్ని పంచనామా నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. మృతురాలు తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏకీకృత పెన్షన్ విధానం మరో మోసమే

- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కే రవికుమార్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్(యూపీఎస్) పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ విధానం మసిపూసి మారేడుకాయ చేయడమేనని, దానిని అంగీకరించేది లేదని, ఉద్యోగ ఉపాధ్యాయులను మరోసారి మోసం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పన్నాగం పన్నిందని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే ఏకైక పరిష్కార మార్గమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కే రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త పేరుతో ఇచ్చిన ప్రకటనకు స్పందిస్తూ ఈ ప్రకటనను టీఎస్ యూటీఎఫ్ నాయకులు విడుదల చేశారు.25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవటం పైగా సీపీఎస్ లేదా యూపీఎస్ లో చేరడం ఐచ్ఛికమని పేర్కొనటంలోనే అసలు మోసం ఉందన్నారు.ఒక్క రూపాయి చందా చెల్లించకుండానే సర్వీసును బట్టి 50శాతం పెన్షను ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిందేనని డిమాండ్ చేశారు.పాత పంచన విధానం ప్రవర్తరించే దాకా టీఎస్ యూటీఎఫ్ నిరంతరం పోరాటం సాగిస్తుందన్నారు.నూతన పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిన సెప్టెంబర్ 1న నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పెర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఉన్నారు.

ఘనంగా పూర్వపు, విద్యార్థులు, సమ్మేళనం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు ఎంఏ బాసిత్ ఆధ్వర్యంలో చేపట్టారు. 34 సంవత్సరాల అనంతరం.1989 -1990, సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశంలో నాటి బోధన సిబ్బంది కృష్ణయ్య, మధుసూదన్ రావు,బాల్‌రెడ్డి ,సిద్ధన్న, రాఘవేంద్ర చారి, సువర్ణ, లత ,భానుమూర్తి ,పీఈటి హమీద్ లను విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోధన సిబ్బంది గురువులు మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఎత్తు ఎదిగిన మాతృభాషను మాతృ సంస్థ అయిన పాఠశాలను మర్చిపోరాదన్నారు. అలాగే 1989 సంవత్సరం చెందిన పదవ తరగతి విద్యార్థుల బ్యాచ్ ఎంతో కృషితో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు.పది తరగతి బ్యాచ్ కి చెందిన జి చంద్రమోహన్ ముందుకు వచ్చి అందరిని ఒకే వేదిక వద్ద కలిపి ఎంతో కృషి చేశారని ప్రత్యేకంగా చంద్రమోహన్ కు విద్యార్థుల తరఫున అందరూ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం 150 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని చంద్రమోహన్, సునీల్ ,దతేందర్ ,రాఘవాచారి, జ్యోతి ,రాధా రాణి ,గీతారెడ్డి ,తదితర పూర్వ విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసిద్ తదితరులు ఉన్నారు.

ఆదర్శప్రాయుడు సురవరం : ఎమ్మెల్యే మేఘారెడ్డి



నవతెలంగాణ-వనపర్తి

పత్రిక సంపాదకుడిగా, రచయితగా, పండితుడిగా ఉద్యమకారుడుగా సాగిన సురవరం ప్రతాపరెడ్డి జీవితం అనన్యమైనదని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శవంతంగా తీసుకోవాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం వద్ద పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్, పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రోడ్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలి

నవతెలంగాణ- మదనాపురం



మదనాపురం మండల కేంద్రంలోని వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపేలా చూడాలంటూ మండల నాయకులు మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణకు వినతి పత్రం ఇచ్చారు. దేవరకద్ర నియోజకవర్గ నాయకుడు కొండా ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వారు ఎంపీని కలిసి నియోజకవర్గ ప్రజలు తిరుపతి చెన్నై, బెంగుళూర్ తదితర ప్రాంతాలకు రైళ్లో వెళ్లాలంటే గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఈ ప్రాంత ప్రయాణికులకు అనుకూలంగా ఉండే వనపర్తి రోడ్ స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపే విధంగా చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో వంగూరు రామకృష్ణారెడ్డి, వెంకటేష్, బంగారు రవి, రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ-వనపర్తి

ఎల్ఆర్ఎస్ ద్వారా అక్రమ లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీరించుకు నేందుకు ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరణ ప్రక్రియ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కొనసాగుతుందని తెలిపారు. దీనిపై మరింత సమాచారం పొందేందుకు, అనుమానాలు నివృత్తి చేసుకునేందుకు అన్ని మున్సిపాలిటీల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీలు వారీగా కంట్రోల్ రూమ్ నెంబర్లు అమర్చింత 9154299598, ఆత్మకూరు 9866815212, కొత్తకోట 8985139585, 8328623325, పెబ్బేరు 7989123842, 7815957073, వనపర్తి 9849986796 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ- వీపనగండ్ల

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బాలగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 14 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు నెలనెల వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారు ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామంలో పారిశుధ్య పనులు చేపడుతూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నా వేతనాలు రెగ్యులర్‌గా రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందంటున్నారు. ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి నెలకు రూ.26వేలు చెల్లించాలని, వేతనాలు రెగ్యులర్‌గా చెల్లించాలని డిమాండ్ చేశారు.

రోడ్డు మరమ్మతుకు నిధులు కేటాయించండి

- ఎమ్మెల్యే మెఘా రెడ్డికి సూగూరు గ్రామస్తుల వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-పెబ్బేరు

రోడ్డు మరమ్మతులకు నిధులు కేటాయించాలని మండంలోని సూగురు గ్రామ యువకులు ఆదివారం గ్రామ కాంగ్రెస్ నాయకుడు నరసింహనాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరక్షత్రియ సంఘం నాయకులు మాట్లాడుతూ తోగుటవీర క్షత్రియ ఆలయానికి వెళ్లే రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని రోడ్డు మరమ్మతుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే రూ.10 లక్షలు మంజూరు చేస్తానన్నారు. అదేవిధంగా సగర సంఘం భవనానికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరసింహనాయుడు, సితార వెంకటేశ్వర్లు, రాముడు, బుచ్చిబాబు, ఈశ్వరయ్య, రాజు, సుధాకర్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన మీసాల సరోజమ్మ అనారోగ్యంతో వారం రోజుల కిందట మృతి చెందింది. ఆదివారం బాధిత కుటుంబాన్ని ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పరామర్శించి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ అందించిన రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుడు, వికలాంగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మోహన్, ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శేఖర్, మీసాల కురుమయ్య నాగరాజు, మీసాల రమేష్, వడ్డే నాగరాజు ,జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి



కరపత్రాలు విడుదల చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

నవతెలంగాణ -ఆత్మకూరు

కేజీబీవీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కరించాలంటూ ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్టయూ జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం అమరచింత, ఆత్మకూ ర్ కేజీబీవీ స్కూల్లో చలో హైదరాబాద్ కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ కేజీబీవీ నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్‌ను పర్మనెంట్ చేయాలని, జీతాలు పెంచాలని , రిటైర్మెంట్ వయస్సు 65 సంవత్సరాలు చేయాలని, రిటైర్ అయిన వారికి రూ.5 లక్షలు ఇవ్వాలని, ఖాళీలను భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో ఈ నెల 30న హైదరాబాదులోని ఎస్‌పిడి కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది శోభ, అనురాధ, పద్మ, స్వర్ణ, రోజా, రాజేశ్వరి, గౌతమి బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌గా యుగేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలోని పాండురంగ స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా ఆదివారం ఉల్పాల యుగంధర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానన్నారు. నూతన కమిటీని గ్రామ పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్ రెడ్డి, ఆనంద్ గౌడ్, కోశాధికారి వేణుగోపాల్ రెడ్డి, ఆలయ కమిటీ పురోహితులు శ్రీధర్ జోషి, గౌరవాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పద్మ వెంకటేశ్వర రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రమాదపుటంచున..

- వాటర్ ట్యాంక్ పిల్లర్లు శిథిలం
- కొనసాగుతున్న వాటర్ పంపింగ్
- ట్యాంక్‌చుట్టూ నివాసాలు
- తొలగించకపోతే భారీ నష్టం
- పట్టించుకోని పురపాలక సంఘం
- ఆందోళనలో కాలనీవాసులు



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ 10వ వార్డులోని వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని సమీపవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్ రెండు పిల్లర్లు పెచ్చులూడి ఇనుప చువ్వలు తేలినా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రమాదమని తెలిసినా పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతి నిధులు నష్టం జరిగాకా పరామర్శలకు వస్తారా అని వారు ప్రశ్నిస్తున్నారు.



ట్యాంక్ కింద ఉన్న వాటర్ ప్లాంట్

కాలనీలో తాగునీటి సరఫరా కోసం 1.50 లక్షల లీటర్ల కెపాని టీ గల భారీ వాటర్ ట్యాంక్‌ను ఆరు పిల్లర్లతో నిర్మించగా 1997లో అప్పటి అప్పటి ఉన్నత విద్యాశాఖ మంత్రి బాలయోగి, వనపర్తి ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి, పెబ్బేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కర్రేస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. అప్పటి నుండి పట్టణ ప్రజలకు ఈ ట్యాంకు ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ఆ వాటర్‌ట్యాంక్ రెండు పిల్లర్లకు కాంక్రిట్ ఊడి ఇనుప చువ్వలు జంగ్ పట్టాయి. ట్యాంకు పిల్లర్లు శిథిలావస్థకు చేరాయని అధికారుల కు తెలిసినా ట్యాంకును నింపి నీటి సరఫరా చేస్తున్నారు. ట్యాంక్ పరిసరాల్లో ఇండ్లు ఉండడంతో పాటు ట్యాంక్ కింద పురపాలక సంఘం ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో నిత్యం జనం అక్కడికి తాగునీటి కోసం వస్తుంటారు. దీనికి తోడు వేసవిలో సమీపంలోని వృద్ధులు చల్లదనం కోసం ట్యాంక్ కింద సేదతీరటంతో పాటు పిల్లలు సెలవు రోజుల్లో అటలాడుకుంటారని ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని సమీప జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకులు కూలి ప్రాణనష్టం జరిగిన సంఘటనలు లేక పోలేదని ఇప్పట్టికైనా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి సంబంధిత ఇంజినీర్లతో పరిశీలించి దెబ్బతిన్న పిల్లర్ల మరమ్మతు చేయడమా లేదా ట్యాంకును పూర్తిగా తొలగించి ప్రమాదం జరగకుంగా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

భయం భయంగా ఉంది



మా ఇల్లు వాటర్ ట్యాంక్ పక్కనే ఉంది. పిల్లర్ల సీకులు తేలాయి. అది ఎప్పుడు కూలుతుందోనని భయం భయంగా ఉంది. అది ఒకవేళ రాత్రి పూట కూలిందంటే తలుచు కుం టేనే భయంగా ఉంది. అధికారులు ట్యాంకు గురించి తొందరగా పట్టించుకోవాలి.

– బుచ్చమ్మ, కాలనీవాసి

అధికారులకు నివేదిస్తా

పురపాలక కేంద్రంలోని పదో వార్డులోని వాటర్ ట్యాంకును ఇటీవల పరిశీలించాం. ట్యాంకు పిల్లర్లు దెబ్బతిన్నాయి. దీనిని ఎమ్మెల్యే మేఘారెడ్డి ద్వారా సంబంధిత అధి కారులకు నివేదించి మరమ్మతులు చేపట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతాం.

– అక్కి శ్రీనివాస్ గౌడ్,
జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

త్వరలోనే ట్యాంకును తొలగిస్తాం

శిథిలావస్థకు చేరిన వాటర్‌ట్యాంకుపై మున్సిపల్ కమిషనర్ ఆదిశేషును వివరణ కోరగా పదో వార్డులోని వ్యాటర్ ట్యాంక్ పిల్లర్లు దెబ్బతిన్న విషయం వాస్తవమే, దాన్ని ఇదివరకే పరిశీలించాం. దాని స్థానంలో అమృత్ 2 ఓ అనే కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా పెద్ద వాటర్ ట్యాంక్ మంజూరయ్యింది. మరో రెండు నెలల్లో పనులు ప్రారంభమవుతాయి. ప్రమాదభరితంగా ఉన్న ట్యాంకు గురించి పాలకవర్గంతో చర్చిస్తామన్నారు.

– ఆదిశేషు, మున్సిపల్ కమిషనర్

డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలను పరిష్కరిస్తాం

- మున్సిపల్ చైర్మన్ మహేష్

నవతెలంగాణ- వనపర్తి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, మిషన్ భగీరథ నీళ్లు ఒకటవ బ్లాక్ నుండి తొమ్మిదవ బ్లాక్ వరకే వస్తున్నాయని, మిగతా 18 బ్లాకులకు మంచినీటి సౌకర్యం లేదని వారి దృష్టికి తెచ్చారు. కాలనీలో వీధిలైట్లు లేక చీకటి మయంగా మారిందని, దీంతో పాములు, తేళ్లు, విష సర్పాలతో ఆందోళన చెందుతున్నామని చెప్పారు. శ్రీచైతన్య స్కూల్ నుండి మూడవ బ్లాక్ వరకు ప్రధాన రహదారిని మరమ్మతు పనులు చేయాలని, కాలనీలోని అంతర్గతంగా ఉన్న రోడ్లకు సీసీ రోడ్లు వేయాలని కోరారు. ఇండ్ల మధ్యలో పిచ్చి మొక్కలు, చెట్లు ఏపుగా పెరిగి విష సర్పాలకు నిలయంగా మారిందని, పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించాలని కోరారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి పేదలకు, రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇక్కడ డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిందని చెప్పారు. కాలనీలో సౌకర్యాలు మాత్రం ఏర్పాటు చేయకుండా మరిచి పోయారని, దీంతో నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తెచ్చారు. స్పందించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ వెంటనే డబు ల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, కాలనీలోని సమస్యలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తేవాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఎండి.మునీరుద్దీన్, సర్దార్ ఖాన్, మండ్ల రాజు, ఎండి.నిరంజన్, వనగంటి రమేష్, రవికుమార్‌చారి, వినోద్‌చారి, ఖాజా, నరసింహ, రియాజ్, గిరి, వెంకటేష్, శ్రీను, రాజేశ్వరి, విష్ణు, శేఖర్‌గౌడ్, మహమ్మద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

జూరాలకు సందర్శకుల తాకిడి

- తగ్గిన వరద , గేట్లు మూసివేత
- ప్రమాదకర ప్రదేశాల్లో యువత సెల్ఫీలు





నవతెలంగాణ- ఆత్మకూరు

జూరాల ప్రాజెక్టుకు ఆదివారం సందర్శకుల అధిక సంఖ్యలో తరలొచ్చారు. రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎగువ నుంచి వరద అధికం కావడంతో అధికారులు శనివారం ఐదు గేట్లు తెరిచారు. దీనిని వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుంచి సందర్శ కులు వచ్చారు. కాగా ఆదివారం వరద ఉధృతి తగ్గటంతో అధికారులు గేట్లను మూసి వేశారు. అధి కారులు హెచ్చరిస్తున్నా సందర్శకులు జూరాల ప్రాజెక్టు దిగువ భాగాన ప్రమాదకర ప్రాంతాల్లో స్నానాలు చేయడం, సెల్ఫీలు దిగుతున్నారు. అదేవిధంగా చేపలఫ్రై కేంద్రాల వద్ద ప్రజలు రద్దీగా కనిపించారు.





అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ- ఆత్మకూరు

అపరిచత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేందర్ ప్రజలకు సూచించారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు దొంగతనాలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేందర్ మాట్లాడుతూ ఆత్మకూరులో ప్రతి ఆదివారం జరిగే కూరగాయల సంతలో సెల్‌ఫోన్ దొంగతనాలు అధికమవుతున్నాయన్నారు. కావున ప్రజలు తమ సెల్ ఫోన్లు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంతలో తిరుగుతుంటే వెంటనే పోలీసులకు లేదా డైల్ 100 కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యంత్రంతో వరి నాట్లు



యంత్రంతో వరినాటు వేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రైతులు ముమ్మరంగా వరిసాగు చేపడ్తున్నారు. దీంతో కొందరు రైతులు యంత్రంతో వరినాట్లు వేయిస్తున్నారు. యంత్రంతో నాట్లు వేయడం వల్ల కూలీల కొరత తీరడంతో పాటు సమయం ఆదా, కూలీల ఖర్చు తగ్గుతుందని రైతులు అంటున్నారు. దీంతో అమరచింత, ఆత్మకూరు మండలాల రైతులు యంత్రంతో నాట్లు వేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

పోచమ్మ ఆలయం ముస్తాబు

నవతెలంగాణ -పెబ్బేరు



పెబ్బేరు పురపాలక కేంద్రంలోని పోచమ్మ గుడి మంగళవారం జరిగే బోనాల పండుగకు ముస్తాబయ్యింది. పట్టణంలోని 12వ వార్డులో ఉన్న పోచమ్మ గుడిని మన గుడి మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా పార్టీల కతీతంగా పట్టణ యువకులు పెద్దలు శ్రమదానం చేసి పోచమ్మ గుడికి రంగు లు వేసి ముస్తాబు చేశారు. వార్డు కౌన్సిలర్ సుమతి ఎల్లయ్య సొంత ఖర్చు లతో ఆలయం ఎదుట సీసీ నిర్మాణం పనులు చేపట్టారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

సోమవారం | ఆగస్టు 26, 2024 | www.navatelangana.com

చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



నవతెలంగాణ-ఉప్పునుంతల

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి వెనుకబడిన తరగతుల్లో సామాజిక చైతన్యం రగిలించిన వీరవనిత చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరు తనని ఆదర్శంగా తీసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పోచమ్మ చౌరస్తాలో ఆదివారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు విగ్రహ దాత డాక్టర్ మోపతయ్య, రజక సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, నేతలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే శాంతియుత జీవనం

- విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య

నవతెలంగాణ-తెలకపల్లి

ఆధ్యాత్మికతతోనే శాంతియుత సహకార జీవనం సాధ్యమని పీఏసీఎస్ వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు. ఆదివారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి కాలినడకన శ్రీశైలం వెళ్తున్న స్వాములకు స్వాగతం పలికి సన్మానించి ఆర్థిక సహాయం అందించి సపర్యాలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొగిలి నిరంజన్, బి.వెంకటయ్య, బాలస్వామి, సన్నయ్య లింగయ్య, బాలయ్య, నరసింహా, పర్వతాలు పాల్గొన్నారు.

నేషనల్ అవార్డు గ్రహీత జానీ మాస్టర్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



టాలీవుడ్ స్టార్ డాన్స్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఇటీవల నేషనల్ బెస్ట్ కొరియోగ్రాఫర్ అవార్డు అందుకున్న సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా డాన్స్ మాస్టర్స్ యూనియన్ వారు ఆదివారం హైదరాబాదులో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా డాన్స్ మాస్టర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఎంజే-5 డాన్స్ మాస్టర్ శేఖర్, జిల్లా తెలుగు డాన్సర్స్ యూనియన్ క్యాషియర్ మనోహర్, డైరెక్టర్ జంగిటి రాజేష్, టాటా శీను, సాదిక్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండలంలోని మల్లేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మధుగం నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాగుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పసుల రాజ్‌కుమార్ యాదవ్, నరసింహ, శీను, శ్రీనివాసులు, రమేష్, బోయ రాజు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలో మైనార్టీ అబ్బాయి నిజాం మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ రైతు మండల సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

వారి వెంట అజీమ్, దాసరాజు, సాయి, రిజ్వాన్, ప్రశాంత్, గఫూర్, మహమ్మద్, హుస్సేన్ ఉన్నారు.

దేశ భద్రత సైనికుడి ఘన సన్మానం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



చదువు ఉద్యోగాలతో పాటు దేశ భద్రత కూడా ప్రతి పౌరుని హక్కుగా ముందుకు రావాలని పద్మావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుమల రావు, వైస్ ప్రిన్సిపల్ రాజావర్ధన్ లో అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పద్మావతి జూనియర్ కళాశాలలో 2003-15 ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకుని ఇండియన్ ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న శివను కళాశాల అధ్యాపకులు, క్లాస్‌మెంట్లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కె.శ్రీధర్ గౌడ్, క్లాస్మేట్లు అరుణ, శివలీల, హిమవర్ధన్, వెంకటేష్, మల్లేష్ పాల్గొన్నారు.

అదృశ్యమైన కొడుకు రాకతో ఇంటిలో సంబరాలు

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని చిన్నపీరు తాండకు చెందిన మూడవ హనుమానాయక్ పెద్దకొడుకు శ్రీశైలం నాయక్ క్రితం ఇంటి నుండి వెళ్లిపోయి నేడు తన కుటుంబ సభ్యులతో కలవడం వలన ఆ కుటుంబాని ఆనందానికి అవధులు వెలకట్టని విధంగా సంబరాలను చేసుకుంటున్నారు. అదేవిధంగా తండావాసులు కూడా ఈ సంబరాలలో భాగస్వాములై తన అమ్మ, తమ్ముడు గోవింద నాయక్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మా కుటుంబానికి లేడు అనుకున్న కొడుకు తిరిగి రావడం మా కుటుంబంలో చాలా ఆనందానికి ఇచ్చిందని ఆ కుటుంబ సభ్యులు తెలిపారు. ఇన్నాళ్లు తన కొడుకు లేడని బాధను అనుభవిస్తూ నేడు నా కొడుకు ఇంటికి తిరిగి రావడం నా జన్మ అదృష్టంగా భావిస్తున్నానని తన తల్లి సంతోషం వ్యక్తం చేశారు.

ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి

- కాంగ్రెస్ నాయకులు నేరాలపల్లి మనోహర్



నవతెలంగాణ-తిమ్మాజీపేట

బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు నేరాళ్లపల్లి మనోహర్ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ పదేళ్ల కాలంలో రైతులను, అమరుల కుటుంబాలను, ఉద్యమ కారులను పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీ నేడు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. రైతులను అమరుల కుటుంబాలను త్యాగాలు చేసిన ఉద్యమ కారులను గుర్తిస్తే బీఆర్ఎస్ ఓటమిపాలయ్యేది కాదన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-కోడేరు



మండల కేంద్రంలో గల అక్షరాభ్యాసం పాఠశాలలో ఆదివారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో చురుకుగా ఉండడమే కాకుండా సాంస్కృతి విలువలు అలవాడతాయన్నారు.అనంతరం నవదీప్ విద్యార్థికి నగదు బహుమతి అందజేశారు.

ప్రమాద అంచులో విద్యార్థులు

నవతెలంగాణ-తాడూరు



ప్రమాదం అంచులో ఉన్న విద్యార్థులు మండల కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న అంతారం, యాదిరెడ్డిపల్లి, చేనోళ్ల కాలనీ, ఎట్టిదర్పల్లి మొదలైన గ్రామాల నుంచి మండల కేంద్రానికి జూనియర్ కాలేజీకి, జడ్పీ హైస్కూల్‌కు విద్యార్థులు చదువుకోవడానికి వస్తుంటారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన అప్పటినుంచి రద్దీ ఎక్కువై విద్యార్థులు ప్రైవేటు వాహనాలపై వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని పలువురు వాపోతున్నారు. ఒక వాహనంలో దాదాపు 25మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. ఇలా వెళ్తే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని బాటసారులు విద్యార్థుల వైపు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆటోలో ఇంతమంది ప్రయాణించడం వలన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థులు వాపోతున్నారు. స్కూల్ సమయంలో విద్యార్థులకు ప్రత్యేక బస్సులను కేటాయించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు

కందనూలు : జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల వివరాలు బోర్డు అధికారులకు పంపామని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. రెన్యువల్ కాకపోయినా కొంతమంది అతిథి అధ్యాపకులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. చదువుల పరంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

108 వాహనంలో ప్రసవం



నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రానికి చెందిన 108 అత్యవసర వాహనంలో సుఖప్రసవం జరిగి తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నారు. అత్యవసర సిబ్బంది పైలెట్ వెంకటేష్ అందించిన సమాచారం ప్రకారం లింగాల మండలం అవసలికుంట గ్రామానికి చెందిన పులిజాల అరుణ పురిటి నొప్పులతో బాధపడుతూ లింగాల సివిల్ ఆస్పత్రికి రాగ అక్కడ ఆస్పత్రి సిబ్బంది ఆమెను పరిశీలించి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది పైలట్ వెంకటేష్, ఈఎంటి తిరుపతయ్య అక్కడికి చేరుకొని నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మండల పరిధిలోని రామ్‌రెడ్డిపల్లి మార్గమధ్యంలో పురిటి నొప్పులు అధికం కావడంతో ఈఆర్‌సీపీ డాక్టర్ వినయ్‌కుమార్ సూచనల మేరకు అంబులెన్స్‌లో నార్మల్ డెలివరీ చేశారు. ఆడ శిశువుకు జన్మించింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. నార్మల్ డెలివరీ అనంతరం తల్లిదండ్రులు 108 సిబ్బందిని అభినందించారు. సమాచారం తెలుసుకున్న జిల్లా మేనేజర్ బోయిని శ్రీను పైలట్ వెంకటేష్, ఈఎంటి తిరుపతయ్యలను అభినందించినట్లు తెలిపారు.

సంప్రదాయాలు, కట్టుబాట్లు చాలా ముఖ్యం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- ఘనంగా తీజ్ ముగింపు సంబరాలు
- గిరిజనుల ర్యాలీలో కలెక్టర్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-అచ్చంపేట

కులాల సంప్రదాయాలు, కట్టుబాట్లు చాలా ముఖ్యమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో గిరిజన తండాలు అధికంగా ఉన్నాయి. ప్రతి తండాలో తీజ్ ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఆదివారం తీజ్ ఉత్సవాల కోసం ప్రత్యేకంగా ఒక కమిటీ రూపొందించుకొని వారి ఆధ్వర్యంలో ముగింపు ఉత్సవాలు నిర్వహించారు. స్థానిక గిరిజన భవనం నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు గిరిజనులు నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పెళ్లి కానీ గిరిజన యువతులు శ్రావణ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో గోధుమ మొలకలతో ఊరేగింపు చేశారు. గిరిజన తండాల పెద్ద మనుషులను గౌరవించుకోవడం, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పూజలు చేశారు. గిరిజనుల పండగ తీజ్ ఉత్సవాలు అచ్చంపేట పట్టణ కేంద్రంలోని గిరిజన భవనంలో పెద్ద ఎత్తున మహిళలు, యువతీ, యువకులు కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేశారు. కులదేవతకు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయం నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోదుమ మొలకలని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బంజార సభ్యులందరికీ తీజ్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తీజ్ పండుగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజన మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేశారు. కులం కట్టుబాట్లు, సాంప్రదాయాలు చాలా ముఖ్యమైన వాటిని ఎప్పుడు గౌరవించుకోవాలన్నారు.



కల్వకుర్తి : తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని జయప్రకాష్ నగర్ తాండ, గిరిజన భవన్‌లో జరిగిన మొలకల పండుగ తీజ్ ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం జయప్రకాష్‌నగర్ తండాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని గిరిజనులతో పాటు ఉయ్యాల ఊగారు. అనంతరం గిరిజన మహిళలకు ఆయన మొలకల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, గిరిజన సంఘం నాయకులు దేవిలాల్ చౌహన్, రమేష్ నాయక్, హనుమ నాయక్, చంద్రుడు నాయక్, బాసు నాయక్, బాలు నాయక్, తిరుపతి నాయక్, నిరంజన్ నాయక్, మహిపాల్ నాయక్, శంకర్ నాయక్, లక్ష్మీ లస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, యువజన విభాగం నాయకులు సంతు యాదవ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాల్వ పరిశీలన



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కార్వన్ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం పరిశీలించారు. మండలంలోని తోటపల్లి గ్రామ శివారులో డి-61 కాల్వను పరిశీలించి పరిసర ప్రాంతాలలో ఉన్న రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మీ కృషి వల్లే మేము కృష్ణా జలాలు చూస్తున్నామని మీ మేలు ఎప్పటికీ మరువలేమన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేయించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నానన్నారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని చెప్పారు. గత పాలకులు కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల రైతులు ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని చెప్పారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసిన పట్టించుకోకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి నేను ప్రయత్నిస్తానన్నారు. ఆయన వెంట జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు ఉన్నారు.

రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం మాయ మాటలు చెప్పడం తగదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత

నవతెలంగాణ-కందనూలు

రైతులందరికీ రుణమాఫీ చేశామంటూ రాష్ట్ర రైతాంగాన్ని ప్రభుత్వం మోసం చేస్తుందని, మాయమాటలు చెప్పడం తగదని, ప్రభుత్వం అనేక నిబంధనలు పెడుతూ రాష్ట్ర రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆంక్షలు లేకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్న రుణమాఫీ కేవలం 44శాతం మంది రైతులకు మాత్రమే అయ్యిందని మిగిలిన రైతాంగానికి కాలేదన్నారు. అనేక కారణాల చేత రుణమాఫీ కాలేదని అధికారులు చెబుతున్నారని, దీనితో రైతాంగం ఇబ్బంది పడుతుందన్నారు. హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేశామని ఏఈఓల ద్వారా సమాచారం తీసుకుంటున్నామన్నారు.



ప్రభుత్వం చెబుతున్న ఎక్కడ కూడా సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం మాయ మాటలతో కాలం గడుపుతున్నదని తక్షణమే అర్హులైన ప్రతి ఒక్కరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతాంగంతో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్, మండల కమిటీ సభ్యులు మోహన్, నాగరాజు, సుభాష్, శ్రీలక్ష్మి, మధు, తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ పునరుద్ధరణే ఏకైక పరిష్కారం : టీఎస్ యూటీఎఫ్

- యూనిఫైడ్ పెన్షన్ స్కీం మరో భ్రమే..!


నవతెలంగాణ-కందనూలు

సీపీఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ విధానం ప్రస్తుత సీపీఎస్ విధానానికి మసిపూసి మారేడుకాయ చేయడమేనని, దానిని అంగీకరించేది లేదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో 25ఏండ్ల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవటం, పైగా ఐచ్ఛికమని పేర్కొనటంలోనే అసలు మోసం ఉందన్నారు. ఇవేవీ కాకుండా ఒక్క రూపాయి చందా చెల్లించకుండానే సర్వీసును బట్టి 50శాతం పెన్షను ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిందేనని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డా.యం.శ్రీధర్ శర్మ డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం ప్రవేశపెట్టినపుడు కూడా సీపీఎస్ ఎంతో అద్భుతమైనదని ప్రచారం చేశారు. కానీ దాని అసలు స్వరూపం తెలిసాక దేశవ్యాప్త ఆందోళనలు ఉధృతం కావడంతో రాజకీయ లబ్ధికోసం ఉద్యోగుల సంక్షేమాన్ని మరోసారి ఫణంగా పెడుతున్నారన్నారు. ఇలాంటి విధానాలకు మూలమైన పీఎఫ్ఆర్డీయే చట్టం రద్దు అయేవరకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, జిల్లా కోశాధికారి జె.బాల్‌రాజు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా బీపీ మండల్ జయంతి



నవతెలంగాణ-కందనూలు



జాతీయ బీసీ సంక్షేమసంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకులు జిల్లా కేంద్రంలో ఘనంగా బీపీ మండల్ 106వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ మాట్లాడుతూ బీసీలు మండల్ భావజాలంతో మమేకం కావాల్సిన అత్యంత అవసరం ఉందన్నారు. అన్నీ వాదాలు మండల్‌ని కుట్రపూరితంగా పక్కకు పెట్టాయన్నారు. అందుకే బీసీలు సంఘటితం కాలేకపోయారని, మండల్ అంటే ఒక వ్యక్తి కాదు మండల్ అంటే ఈ దేశంలోని యేనభై కోట్లకు పైబడి ఉన్న బీసీల భావజాల అస్తిత్వమని, మండల్‌ని, మండల్ నివేదికన్నారు. ఉన్నత విద్య లో 27శాతం రిజర్వేషన్లు రావడానికి కారణమైన మహానాయకులు బీపీ మండల్ అన్నారు. మండల్ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని, మండల్‌కి భారత రత్న ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది వడ్లని శేఖర్ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్, జిల్లా కన్వీనర్ ఎం.రవీందర్ గౌడ్, జిల్లా యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య, బీసీసేన పట్టణ అధ్యక్షులు కోట్ర శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గంగోజీ, రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌గౌడ్, తిరుపతయ్య, శ్రీనివాసులు, తదితరులున్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఆదివారం బీసీ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ 106వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ విద్యావంతుల వేదిక అధ్యక్షులు విష్ణుమూర్తి యాదవ్, కట్ట శ్రీనివాస్, మేకల రాముడు, యాదవ్ మేకల సాయిల్ యాదవ్, ఉడత రామస్వామి యాదవ్, రాజ్ కుమార్, మల్లికార్జున్ యాదవ్, విజయ్ యాదవ్, భాస్కర్ యాదవ్, చంద్ర యాదవ్, రవి కుమార్ యాదవ్, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

కోల్కత్తాలో డాక్టర్‌పై అత్యాచారం, హత్య చేసిన దోషులను శిక్షించాలి : డీహెచ్‌పీఎస్

నవతెలంగాణ-తాడూరు



కోల్కతాలో డాక్టర్‌పై అత్యాచారం, హత్య దోషులను కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని అంతారంలో క్రొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. కోల్కతాలో డాక్టర్ మౌమితపై డ్యూటీలో ఉండగా అర్ధరాత్రి వేళ అత్యాచారం చేసి అత్యంత కిరాతకంగా హత్య చేసిన కామాంధులను వెంటనే కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అంతారం గ్రామంలో క్రొవత్తుల ప్రదర్శన నిర్వహించి అనంత రం గ్రామ ముఖ్య కూడలి వద్ద సభ నిర్వహించారు ఈ సందర్భంగా కొమ్ము భరత్ మాట్లాడుతూ ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించి బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు లక్ష్మయ్య, భీమయ్య, ప్రభాకర్, మేస్త్రి వెంకటయ్య, అడవి శ్రీశైలం, కోట్ల కృష్ణయ్య గౌడ్, టెంట్ హౌస్ బాబు, బంగారయ్య, అర్జున్, కొమ్ము రాజు, శివుడు, లక్ష్మణ్, బహుగుణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల కోసమే సీసీ కెమెరాలు : ఎస్సై

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గ్రామాలలో శాంతి పద్ధతుల కోసమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం గ్రామస్తులు ముందుకు రావాలని స్థానిక ఎస్సై సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలోని యువకులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలతో కలసి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్థలాలను ఎస్సై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దొంగతనాలు, చిన్న చిన్న గొడవలు, అసంఘీక కార్యకలాపాలు, శాంతి పద్ధతులకు లోటు ఏర్పడిన జరిగిన, పోలీస్ వ్యవస్థకు వెంటనే తెలుస్తుందన్నారు. దీంతో పోలీసులు కూడా వెంటనే స్పందించడానికి వీలుగా ఉంటుందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి అల్లర్లు గొడవలు చేయడానికి భయపడతారన్నారు. అందుకోసం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు, జూపల్లి యువసేన తాలూకా నాయకులు శివరాజేశ్వర రావు, మాజీ ఎంపీటీసీలు నారాయణ రావు, వడ్డే వెంకటయ్య, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కుందేళ్ళ పద్మ పరశురాముడు, మండల సీనియర్ నాయకులు గోపాల్ రావ్, యూత్ కాంగ్రెస్ పాల్గొన్నారు.



'ప్రజలకు సరిపోను బస్సులను కల్పించాలి'

నవతెలంగాణ-అచ్చంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం సరిపోను ఆర్టీసీ బస్సులను కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అచ్చంపేట ఆర్టీసీ బస్టాండులో జెండాలు పట్టుకొని నిరసన చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ పుట్టినరోజు నవంబర్ 9న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని ప్రారంభించినారు. ఫ్రీ బస్సు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని డిపోలలో సరిపోయినన్ని బస్సులు లేక మహిళలు, పురుషులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బస్సులలో అందరూ నిలబడి పోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. డిపోలో ఉన్న 70, 80బస్సులు సరిపోవడం లేదన్నారు. ఏ బస్టాండులో చూసినా ప్రజలు బస్టాండు ఆవరణలో కిటకిటలాడుతున్న సందర్భాన్ని దృశ్యాన్ని చూస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి డిపోలో బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. బస్సుల సంఖ్యను పెంచకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బస్సు భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నాయకురాలు ఏ.నిర్మల, కే.రజిత, సైదమ్మ, పార్వతమ్మ, శివలీల, సరస్వతి, ప్రయాణికులు పర్వతాలు, రజిత, ఉన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదినం

నవతెలంగాణ-వెల్దండ



మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలను కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేరిట ఏర్పాటు చేసిన కేక్ ఆయన కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి, భాస్కర్ రావు, మాజీ ఎంపీటీసీ నిరంజన్, మాజీ సర్పంచ్ తిరుమలరావు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్, యువ నాయకులు జంగిలి ఆనంద్, జంగిల్ యాదగిరి, రమేష్ గౌడ్, జంగిలి ప్రసాద్, మట్ట శ్రీను గౌడ్, పోలే అశోక్, జంగిలి ప్రవీణ్, తుంగ శ్రీను, జోగు రవికుమార్, కొండలు యాదవ్, శేఖర్, అంజయ్య, జంగిలి రవి, వెంకటయ్య, పిల్లి దేవేందర్, శేఖర్, శ్రీనివాసులు, రవికుమార్ గౌడ్, మల్లేష్ ముదిరాజ్, బాలు, చంద్రయ్య, జాఫర్, చంద్రమౌళి, హనుమంతు, హనుమంతు నాయక్, సక్రు నాయక్, మీసాల రాజు, మంగళగిరి సత్యం, ఈదులపల్లి శ్రీనివాస్, ఈదులపల్లి జగన్, మట్ట పర్వతాలు, కూన భాస్కర్, గుండాల మహేష్, అనిల్, నరసింహ పాల్గొన్నారు.

'బాలికల హాస్టల్‌కు ప్రహరీ గోడ నిర్మించాలి'

నవతెలంగాణ-వెల్దండ



మండల కేంద్రంలోని గిరిజన బాలికల హాస్టల్‌కు ప్రహరీ గోడ నిర్మించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని విద్యార్థి సంఘ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ వర్కర్లతో నాణ్యమైన భోజనం అందించాలని, ఇంకా విద్యార్థుల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా జిల్లా ఎస్టీ వెల్ఫేర్ ఆఫీసర్, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మధు, అర్జున్, నితిన్ పాల్గొన్నారు.

ఘనంగా గెల్వలాంబ మాత బోనాలు

నవతెలంగాణ-వంగూరు



గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రెండో రోజు బోయ, గౌడ్స్, యాదవ్, పద్మశాలి, రెడ్లు, రజక, వండ్ల బోనంతో పాటు సాంస్కృతిక కార్యకలాపాలు కోలాటాలతో వైభవంగా మహిళలు సాంప్రదాయబద్ధంగా కట్టుబొట్టుతో అమ్మ బైలెల్లినాదో అనే విధంగా కనుల పండుగగా గెల్వలాంబ మాతకు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో వివిధ కులాల పెద్దలు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీలో పోచమ్మ బోనాల మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో తరలివచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన మహిళలు బోనాలతో ర్యాలీగా వచ్చారు. మహిళలందరూ ఒకేసారి రావడంతో పోచమ్మ దేవాలయం వద్ద సందడి నెలకొంది. వివిధ రాజకీయ పార్టీ చెందిన నాయకులు దేవాలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. బోనాల పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పా ట్లను చేశారు. కార్యక్రమంలో దేవాలయం నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాల వలలు చిక్కుకోవద్దు : ఎస్సై

పెంట్లవెల్లి : వివిధ కారణాలతో తమ యొక్క మొబైల్‌లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఆధునిక సాంకేతికతో ఆదివారం శేఖర్ కొల్లాపూర్, సురేష్ పెంట్లవెల్లి, రాజు కొండూరు, ముక్తర్ జటప్రోలు వారి ఫోన్లను స్థానిక ఎస్సై రామన్ గౌడ్ వారికందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మొబైల్ ఫోన్లపై జాగ్రత్త వహించాలని, లేకుంటే నేరగాళ్లు మన యొక్క పూర్తి వివరాలను సేకరించి బ్లాక్ మెయిల్ చేసే అవకాశాలు ఉన్నాయని వారన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

• ట్రాఫిక్ పోలీసులు

నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేశ్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ఆదివారం ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యంతాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించనుననట్లు తెలిపారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని,వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, వాహనదారులు మెయిన్‌రోడ్డు పై వాహ నాలను పార్కు చేయరాదన్నారు. టూ వీలర్స్‌పై ఇద్దరకు మించి ప్రయాణిం చరాదన్నారు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకో వాలన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు గోవింద్ రెడ్డి, వాహనదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు కరాటేలో రాణించాలి

• కరాటే వ్యవస్థాపకులు సాలం బిన్ ఉమర్



నవతెలంగాణ - మక్తల్

చిన్నారులు చదువుతోపాటు కరాటేలో రాణించాలని కరాటే వ్యవస్థాపకులు సాలం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అంబ్రేష్, మాజీ ఎం.పీ.టీ.సీ. లక్ష్మణ్, కో ఆప్షన్ నెంబర్ శంషుద్దీన్‌లు అన్నారు. ఆదివారం మక్తల్‌లో డ్రైగన్ షోటోఖాన్ కరాటే -డు - స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో కరాటే విద్యార్థినీ, విద్యార్థులకు వారి ప్రతిభ పట్ల గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే విద్యార్థినీ, విద్యార్థులకు గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించడం వారి ప్రతిభ పట్ల వాళ్లకు తగిన బెల్టులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు కరాటే నేర్చుకోవడంతో మానసిక ఉల్లాసంతో పాటు చదువులో రాణిస్తారని అన్నారు. రాబోవు రోజులలో కరాటే ఎంతో ప్రసిద్ధి చెందుతుందన్నారు.కరాటే కూడా ఒలంపిక్‌లో ఉండడం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో సలాం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అంబ్రేష్, కరాటే వైస్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్, టోర్నమెంట్ ఇన్‌చార్జ్ ఎం.డీ. సలీం, నారాయణపేట కరాటే మాస్టర్ అశోక్‌కుమార్ , అనిల్ , మక్తల్ బ్లాక్ బెల్ట్ మాస్టర్లు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా ..
అంగన్వాడీ కేంద్రం



నవతెలంగాణ - గట్టు

దేవాలయం లాంటి పాఠశాలలో పిల్లలు చదువుకోవాల్సిన పాఠశాలలో ఆకతాయికురాలు రోజురోజుకు ఇష్టానుసారంగా మద్యం తాగి మందుబాబులు మద్యం బాటిళ్లు, తినుబండరాల ప్యాకెట్లను ఎక్కడపడితే అక్కడ పార వేస్తున్నారు. దీంతో గట్టు మండలంలోని ఆలూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో రాత్రి అయితే చాలు మందుబాబులకు అడ్డాగా మారింది. దీనికి కారణం గ్రామంలో మెయిన్ సెంటర్‌లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉండ డంతో పాటు కిరాణం షాపులో ఏరులై పారుతోంది. దీంతో మందుబాబులు చుట్టుపక్కల ఉన్న స్కూలు, అంగన్వాడీ కేంద్రాలలో ఇష్టానుసారంగా యువకులు , పెద్దలు ఎవరికి ఇష్టం వచ్చినట్లు ఎక్కడ పడితే అక్కడ పాఠశాల , అంగనవాడీ కేంద్రం రోడ్డు పక్కన ఖాళీ ప్రదేశాలను వదలకుండా ఇష్టాను సారంగా బీర్లు , క్వార్టర్స్ సీసాలు, చిప్స్ ప్యాకెట్ల కవర్లు , సిగరెట్లు ఇంకా ఇష్టానుసారంగా ఏవి పడితే అవి అక్కడే వదిలిపెట్టి పోతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే వదిలేస్తే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ కార్య దర్శి , స్పెషల్ అధికారి ఓసారి పరిశీలించాలని, ఈ విషయమై సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే రాత్రి వేళల్లో గ్రామంలో పోలీస్‌లు పెట్రోలింగ్ నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభం కూలి.. బాలుడి మృతి



నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో విద్యుత్ స్తంభం కూలి బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. చిన్నారి మహేష్ (4) వీధిలోని విద్యుత్ స్థంభం కూలి బాలుడి తలపై పడింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

ముమ్మరంగా రోడ్డు మరమ్మతులు

ధరూర్ : ధరూరు మండల కేంద్రంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నేతృత్వంలో సొంత ఖర్చులతో రహదారి మరమ్మతులు ముమ్మరంగా కొనసా గుతున్నాయి. జోగు లాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల కేంద్రంలో తు ఫాను ప్రభావం వల్ల కురు స్తున్న వర్షా లకు ధరూరు మండల కేంద్రంలోని గద్వాల నుంచి రాయి చూర్‌కి వెళ్లే రహదారిపై ఎరకలగేరి వద్ద రూ. 500 ఫీట్ల మేరకు.. రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డు గుం తల మయంగా మార డంతో ప్రయాణికులు రహదారిపై వెళ్లాలంటే ఇబ్బందులు పడే పరిస్థితి దాపురించింది. ఇది ఇలా ఉంటే గ్రామస్తులు పెద్ద ఎత్తున అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించు కోకపోవడంతో ఎమ్మెల్యే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంపట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



జూరాల గేట్లు మూసివేత

• కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి



నవ తెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ఆదివారం అధికారుల సమాచారం మేరకు .. ఈ ప్రాంతం నుంచి వరదనీరు తగ్గడంతో జూరాల క్రస్ట్ గేట్లు మూసి వేశారు. వరద తగ్గడంతో జూరాలకు 31 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ఈ సందర్భంగా జూరాలలో జల విద్యుత్ కేంద్రం ద్వారా ఐదు యూనిట్లలో 39 వేల క్యూసెక్కుల నీరు వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. ఈ సంద ర్భంగా జూరాల నీటిమట్టం 318. 516 నీటిమట్టం ఉందని అన్నారు. నెట్టెంపాడుకు 750 కోయిల సాగకు 315 ఎడమ కాలువకు 550 కుడి కాలువకు 489 కాలువలకు క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. అదేవిధంగా జూరాల మొత్తం మీద 41 వేల 192 జూరాల నుంచి వదులుతున్నట్లు తెలిపారు.

ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోండి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో కూడా పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)నాయకులు నరసింహ,కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని వివిధ ప్రైవేటు విద్యా సంస్థలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య విశ్వ భారతి సంస్కార్ అగస్త్య నోబుల్ సత్యసాయి సహా పలు ప్రైవేటు విద్యా సంస్థలను సందర్శించామని అన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలు రెండవ శనివారం,ఆదివారం ప్రభుత్వ సెలవు దినాలలో కూడా తరగ తు లను నిర్వహిస్తున్నారన్నారు. పదవ తరగతి విద్యార్థులకు మాత్రమే కాకుండా 6 7 8 9 తరగతులకు కూడా ఐఐటీ పేరుతో తరగతులను పరీక్షలను నిర్వహిస్తున్నారన్నారు. సాధారణ సమయంలోనే ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా సమయపాలన పాటించకుండా ఉదయం నుంచి రాత్రివరకు తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలు చివరికి సెలవు రోజులలో కూడా విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు విశ్రాంతి విరామం లేకుండా విద్యా సంస్థలను నడపడం సరైనది కాదన్నారు. చిన్నారుల, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ విద్యా ప్రణాళికను రూపొందించారని, కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థల యాజ మాన్యాలు మాత్రం విద్యాశాఖ,విద్యాశాఖ అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా తరగతులను నిర్వహిస్తున్నారన్నారు. సెలవు రోజులలో నిర్వహించే తరగతులపై ప్రైవేట్ యాజమాన్యా లను ప్రశ్నించగా అందరూ నిర్వహిస్తున్నారు.. తాము నిర్వహి స్తున్నామని నిర్లక్ష్యంగా బాధ్యతరాహి త్యంగా సమాధానం ఇవ్వడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠ శాలలపై విద్యా శాఖ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు.. ప్రైవేటు పాఠశాలలు నడుచుకోకపోతే కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



తమ భూములు తిరిగి తమకే ఇవ్వాలి

• శేషాద్రి కంపెనీ బాధిత రైతులు



నవ తెలంగాణ - క్రిష్టా

ఉద్యోగాలు ఇస్తామనే సాకుతో కంపెనీ పేరుతో తీసుకున్న భూములను ఇతరులకి అమ్మితే ఊరుకునేదిలేదని శేషాద్రి కంపెనీ బాధిత రైతులు కోరారు. ఆదివారం మండలంలోని హిందూపూర్ గ్రామంలో శేషాద్రి పవర్ ప్లాంట్ బాధితుల న్యాయ పోరాట కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని హిందూపూర్, తంగడిగి, గురజాల, కృష్ణ గ్రామాలలో శేషాద్రి పవర్ ప్లాంట్, అగర్వాల్ గ్రూప్స్, సూర్య గ్రూప్స్, స్పాంజ్ ఐరన్ కంపెనీల పేరుతో రైతుల నుంచి దాదాపుగా 4 వందలకు పైగా భూమిని కేవలం రూ.8 వేల రూపాయలకు భూమిని తీసుకుని ఆ కుటుంబస్తులకు ఉద్యోగం ఇస్తామని మోసగించారని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములను తీసుకుని 30 సంవత్సరాలు కావస్తున్న అటు కంపెనీ ఏర్పాటు చేయక ఇటు ఉద్యోగం ఇవ్వక మోసగించి నిరాశ్రయులుగా చేశారని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ భూములను తిరిగి తమకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అమర్ దీక్షిత్ మాట్లాడుతూ శేషాద్రి పవర్ ప్లాంట్ పేరుమీదున్న రైతుల భూములను లోలోపలనే వేరే వాళ్లకు అమ్ముటకు కంపెనీ వాళ్ల ప్రయత్నాలు చేస్తున్నారని, రైతులను మోసగించి తీసుకున్న భూములను వేరే వారికి అమ్మితే ఎలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు ఏకాభిప్రాయంతో మాట్లాడుతూ భూమిని నమ్ముకుని జీవనోపాధి సాగిస్తున్న మాకు మోసగించి తీసుకున్న భూములను వేరే వారికి అమ్మితే ప్రాణాలైనా పణంగా పెట్టి తమ భూములను కాపాడుకుంటామని, తమ భూములను తమ తిరిగి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లన్నగౌడ, న్యాయవాది నీలకంటా రావు, జగదీష్ గౌడ్, మల్లు రెడ్డి, డీకే కిష్టప్ప, మౌలాలీ, బాలప్ప, శివాజీ, మంతేష్, జగన్నాథ్, బాధిత రైతులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ లెటర్ అందజేత



నవతెలంగాణ - ధరూర్

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన వీ. రాజుకు ఆదివారం ఎల్ఓసీ లెటర్ అందజేశారు. మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం రూ.2లక్ష 50వేల ఎల్ ఓ సీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే కే.టీదొడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.కే.టీదొడ్డి మండలానికి చెందిన 17 మందికి రూ. 4లక్షల 94 వేల చెక్కులను లబ్ధిదారులకు మంజూరయ్యాయి. గోవిందు, నర్సింహులు, కృష్ణ వర్ధన్ రెడ్డిలకు ఒక్కక్కరికీ రూ. 60వేల చొప్పున, నారాయణమ్మకు రూ. 45వేలు, పావనికి రూ. 39వేలు, ఉదయ్ కుమార్ గౌడ్, పద్మలకు ఒక్కొక్కరికీ రూ. 33వేలు , పవన్‌కు రూ. 30 వేలు, స్వాములు కు రూ. 27వేలు, కిష్టప్పకు రూ. 22500లు, ప్రతాప్ గౌడ్‌కు రూ.21వేలు, ఝాన్సీకు రూ. 19వేలు, రంగప్పకు రూ.11వేల చెక్కును అందజేశారు. బేబీ స్వప్నకు రూ. 0 500 లు, సీనమ్మకు రూ.8500లు, రాములమ్మకు రూ.5వేల చెక్కు అంద జేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,జీ. వేణు గోపాల , మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్, రాజారెడ్డి, కాం గ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ రావు, ఉరుకుందు, హను మంతు, వెంకన్న గౌడ్, చంద్రశేఖర్, నర్సింహులు,కృష్ణ, వీరేష్,గోపాల్, విశ్వనాథ్ రెడ్డి, ఆంజనే యులు, గోపాల్‌రెడ్డి, హరి , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

• పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో పీఓడబ్ల్యూ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శారద అధ్యక్షత వహించగ ముఖ్య వక్తగా పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ కలకత్తాలోని ఆర్జీ కార్ ప్రభుత్వ వైద్య కళాశాలలో విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలుపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, అమ్మాయిపై అత్యాచారం జరిగిన హత్య చేసిన కళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతో వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. సెమినార్ హాలులో జూనియర్ వైద్యురాలి పై అత్యంత పాసవీకంగా దాడీ చేస్తుంటే ఆసుపత్రిలో ఉన్న వారికి తెలియకపోవడం, యాజమాన్యం ఆలస్యంగా స్పందిం చడంపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్న యన్నారు. వైద్యురాలి మృతదేహం రోడ్డు పక్కన ఏమి దొరకలేదని, ఆస్పత్రి సూపరింటెండెంట్ లేదా వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నిం చారు. అనే విషయం అనేక అనుమానాలకు దారి తీస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా వైద్యులు నిరసన తెలుపుతున్న పరిస్థితి ఉన్నప్పటికీని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సకలంలో స్పందిం చకుండా, లేటుగా స్పందించడం అంటే దేనికి నిదర్శనం అన్నారు. ఈ దేశంలో ఆడపిల్లల పట్ల వీళ్లకున్న చిత్త శుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. రోజుకు ఒకపక్క దేశంలో ఆడపిల్లలపై చిన్నపిల్లల, నుంచి పండు ముసలోల దాకా అత్యాచారాలు జరుగుతూనే ఉన్నా. ప్రభుత్వాలు, అధికారులు ఎందుకు స్పందిం చడంలేదని ప్రశ్నించారు. ఆడపిల్లల రక్షణకు అతి కఠినమైన చట్టాలను ఎందుకు తీసుకురారని అన్నారు. ఆఅమ్మాయి కుటుంబానికి న్యాయం చేయాలని రూ.10 కోట్ల ఆర్థికసాయం అందిం చాలని డిమాండ్ చేశారు. లేనిచో దేశవ్యాప్తంగా ప్రగతిశీల మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎ త్తున ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సౌజన్య, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి, జిల్లా నాయకులు సునీత, చంద్రకళ, మంజుల, అనిత, ఏ.లక్ష్మి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మిట్టదొడ్డి గ్రామానికి చెందిన నరసింహులు భార్య ఝాన్సీకి సీఎంఆర్ఎఫ్ రూ. 19000 చెక్కును జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మెల్యే నివాసం వద్ద గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ చేతుల మీదుగా చెక్కు రుప్ప పేరు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయకుమార్ , మాజీ గ్రంథా లయ చైర్మన్‌జంబురమన్ గౌడ్,మాజీ సర్పంచ్‌ఉరుకుందు, మాజీజెడ్పీటీసీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పూజారి చక్రపాణిని అరెస్టు చేయాలి

• సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్, ఏ ఐ పీ కేఎస్ ,ఐఎఫ్‌టీయూ , పీడీఎస్‌యూ, పీ వైఎల్ నాయకులు



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలంలోని ముడుమల్ గ్రామంలో దళితుల పెళ్లిని అడ్డుకొని అవమానపర్చిన పూజారి చక్రపాణిని వెంటనే అరెస్టు చేయాలని , ఉద్యోగం నుంచి తొలగించాలని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్, ఏ ఐ పీ కేఎస్ ,ఐఎఫ్‌టీయూ , పీడీఎస్‌యూ, పీ వైఎల్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ ముడుమల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి మఠంలో పూజారిగా పనిచేస్తున్న బ్రాహ్మణ కులానికి చెందిన చక్రపాణి ఈ నెల 18న ముడుమల్ గ్రామంలోని దళిత యువజంట ఓబులేష్ ,అంబిక వివాహాన్ని ముడుమల్ గ్రామంలోని యాదవేంద్రస్వామి మఠం లోపల జరగనివ్వకుండా మఠం బయటే చేసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తూ దళిత యువజంటను అవ మాన పరిచారన్నారు. ఆయన ఒక ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే అగ్రకులా అహంకారంతో పూజారి ఆ దళిత యువజంట పెళ్లిని గుడిలో జరగనివ్వకుండా పైగా ఇలా ఆదేశించమని మఠం పీఠాధిపతులు తనతో చెప్పారని అబద్ధాలు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తిని ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగించడానికి వీలులేదని వెంటనే ఆయన్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించి ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కృష్ణ మండల కేంద్రంలో 27న జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ నాయకులు ఎస్. కిరణ్, ఏ ఐ పీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, ఐ ఎఫ్ టీ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ జీ భుట్టో, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ , జిల్లా కార్యదర్శి అజయ్, పీ వై ఎల్ జిల్లా నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ రిసిప్షన్ వేడుకల్లో..
బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ - గట్టు

గట్టు మండలంలోని తప్పెట్ల, మొరుసు గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ తమున్ని కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకల్లో జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాము, జనార్దన్ గౌడ్, తిమ్మప్పగౌడ్, రాయపురం వీరేష్, బాసు గోపాల్, రాజు, పోకకు ఈరన్న, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

రేపటి ధర్నాను జయప్రదం చేయండి

నవ తెలంగాణ - క్రిష్టా

ముడుమల్ గ్రామ దళితుల పెళ్లిని అడ్డుకొని, ఆలయాన్ని మూసివేసి అవమానించిన కుల ఉన్మాదిని పూజారి చక్రపాణిని వెంటనే అరెస్టు చేసి ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ. ఈ నెల 27 (మంగళవారం) తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న మహాధర్నాని విజయవంతం చేయాలని దళిత బహుజన సంఘాల నాయకులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ముడుమల్ దళిత న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. ఈ ధర్నాకు చుట్టుపక్కల గ్రామ దళిత బహుజన నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

దర్గా వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ- వనపర్తి

ఖిల్లా ఘనపురం మండల కేంద్రం శివారు హజ్రత్ భద్రదీన్ సాహెబ్ దర్గా వద్ద వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన గందోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దర్గా అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

తాజ్ మంది నూతన రెస్టారెంట్ ప్రారంభం

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో తాజ్ మంది నూతన రెస్టారెంట్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రెస్టారెంట్ ఓనర్ సమ్మద్ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన, రుచికరమైన భోజనానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ పిసిసి డెలిగేట్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోషల్ మీడియా కన్వీనర్ యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరో పోరాటానికి సిద్ధమవుతున్న

ఆర్టిజన్ కార్మికులు..

- జేఎల్‌ఎం లకు పదోన్నతి ఇచ్చి ఆర్టిజన్లను విస్మరించిన యాజమాన్యం
- మనస్థాపనతో రగిలిపోతున్న కార్మికులు
- కార్యాచరణ ప్రకటించిన సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ- కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. 2016 డిసెంబర్‌లో అప్పటి ప్రభుత్వం విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తున్నట్లు ప్రకటించింది.అప్పట్లో 23,667 మందికి ఆర్డర్లు ఇచ్చారు. అందులో కొంతమంది రిటైర్మెంట్ కాగా మరి కొంతమంది జేఎల్ఎం ఉద్యోగానికి ఎంపికయ్యారు. ప్రస్తుతం సంస్థలో 19,587 మంది ఆర్టిజన్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వారి సమస్యలను పరిష్కరించడంలో విద్యుత్ సంస్థల యాజమాన్యం నిర్లక్ష్యం వహించడాన్ని నిరసిస్తూ కార్మికులు మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. 2020 సంవత్సరంలో జేఎల్ఎంలుగా ఉద్యోగాలు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏఎల్ఎంలుగా పదోన్నతి కల్పించింది. పది, ఇరవై సంవత్సరాలుగా సంస్థకు సేవలందిస్తున్న ఆర్టిజన్ కార్మికుల విషయంలో మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు రగిలిపోతున్నారు.నిన్న విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క కొంతమంది నాయకులు కలిసి ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమయంలో మంత్రి ఆర్టిజన్ అంటే ఏమిటి అంటూ ప్రశ్నించడంతో అక్కడ ఉన్నవరంతో కంగుతిన్నారు. విద్యుత్ శాఖలలో కీలక స్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ ఉద్యోగుల గురించి ఆ శాఖ మంత్రికి కనీసం అవగాహన లేకపోవడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేస్తున్నట్లు ప్రకటించి వారికి స్టాండింగ్ ఆర్డర్ పేరుతో సపరేట్ సర్వీసెస్ రూపొందించి నమ్మించి మోసం చేశాడు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సైతం ఆర్టిజన్ కార్మికుల విషయంలో నిర్లక్ష్యం వహించడాన్ని కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలోకి వస్తే సమస్య పరిష్కరిస్తామని అప్పట్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం ఆ ఊసు ఎత్తడం లేదని అభిప్రాయం అర్థమవుతుంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 1500 మంది ఆర్టిజన్ కార్మికులు విద్యుత్ సంస్థలలో విధులు నిర్వహిస్తున్నారు. ఆర్టిజన్ గా బాధ్యతలు చేపట్టి ఏడు సంవత్సరాలు దాటినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ప్రమోషన్లు ఇవ్వలేదని జిల్లాకు చెందిన పలువురు కార్మికులు అభిప్రాయపడ్డారు. ఐదు సంవత్సరాల తర్వాత ప్రమోషన్ ఇవ్వాలని స్టాండింగ్ ఆర్డర్స్ లో ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

-ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై కార్యాచరణ ప్రకటించిన సీఐటీయూ

ఆర్టిజన్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అన్ని యూనియన్ల కంటే ముందుగానే సిఐటియు తమ కార్యాచరణ ప్రకటించింది. మంగళవారం హైదరాబాదులోని మింట్ కాంపౌండ్ లో ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టీఎస్ ఎస్పీడీసీఎల్ సిఎండికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర నాయకులు గోవర్ధన్ తోపాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొని ఆర్టిజన్ కార్మికులకు అండగా నిలుస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ అనుబంధ సంఘం 327, విద్యుత్ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నాయకులు సైతం ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నారు.

-తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్న కార్మికులు

సంస్థను నమ్ముకుని ఏళ్ల తరబడి సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు యాజమాన్యంతో యాజమాన్యంతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. సమస్యలు పరిష్కారం అవుతాయని ఎనిమిదేళ్లపాటు ఎదురుచూసిన కార్మికులు ఇప్పుడు ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. యూనియన్లకు అతీతంగా ఆర్టిజన్ కార్మికులందరూ ఏకమై పోరాడాలని నిర్ణయించుకున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ లతోపాటు, పోల్ టు పోల్ వర్కర్స్ గా పనిచేసేది ఆర్టిజన్ కార్మికులే వారు సమ్మెబాట పడితే తెలంగాణ రాష్ట్రం అంధకారం అవుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా విద్యుత్ సంస్థల యాజమాన్యం వెంటనే స్పందించి ఆర్టిజన్ కార్మికుల గ్రేడ్ చేంజ్ చేయడమే కాకుండా కన్వర్షన్ ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

తిప్పాయిగూడలో నీటి కటకట





- 10 రోజులుగా రాని మిషన్ భగీరథ నీరు
- ప్రయివేట్ వాటర్ ట్యాంకర్‌తో నీళ్ళు పోయించుకుంటున్న వైనం
- ట్యాంకర్‌కు రూ.800
- స్థానిక సమస్యలను పరిష్కరించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గోరేంకల నర్సింహ

నవతెలంగాణ-మంచాల

స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గోరెంకల నర్సింహ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిప్పాయిగూడ గ్రామంలో సీపీఐ(ఎం) అధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10 రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రావడం లేదని దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ఒక ట్యాంకర్‌కు రూ.800 చొప్పున ఇచ్చి వాటర్ పోయించుకుంటురని అన్నారు. గ్రామ ప్రత్యేక అధికారి ఉమరాణితో ఫోన్‌లో మాట్లాడగా ..నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారని ఆయన తెలిపారు. గ్రామంలో చాలా చోట్ల అండర్ డ్రయినేజీ సమస్య ఉందని తెలిపారు. వర్షాకాలం కావడంతో చాలా చోట్ల గడ్డి పెరిగిందని గ్రామంలోని సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య, శాఖ కార్యదర్శి బుర్రీ సుధాకర్, నాయకులు ఒగ్గు ప్రభాకర్, మారమోని ఐలయ్య, గోరేంకల బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

సేవాలాల్ మహరాజ్ ఆదర్శప్రాయుడు

- ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ
- నడిగడ్డ తండాలో తీజ్ వేడుకలు

నవతెలంగాణ-మియాపూర్

సేవాలాల్ మహరాజ్ ఆదర్శప్రాయుడని గిరిజనుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశాడని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో ఆదివారం తీజ్ వేడుకలకు జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ తీజ్ పండుగ అన్నారు. దేశ సాంస్కృతీ సంప్రదాయాలను కాపాడిన మహనీయులు సేవాలాల్ మహరాజ్ అని ఆయన సేవలను కొనియాడారు. అందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలను ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోహన్ ముదిరాజు, గంగాధర్, నడిగడ్డ తండా వాసులు స్వామినాయక్, లకపతినాయక్, తిరుపతినాయక్, శంకర్‌నాయక్, రత్నాకర్, అబ్రహం, సుధాకర్, జీత్తునాయక్, మధునా యక్, సీతారాంనాయక్, హనుమంతునాయక్, గోపినాయక్, తుకారాంనాయక్ దశరత్‌నాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసాయి విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు





నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని శ్రీసాయి విద్యాలయం పాఠశాలలోని విద్యార్థులు గోపికలు కృష్ణుడి వేషధారణలో అందర్నీ ఆకట్టుకున్నారు. నృత్యాల ప్రదర్శన, ఉట్టి కొట్టడం, గోపికలు కృష్ణుడు కలిసి ఉయ్యాలలు ఊగటం లాంటి కార్యక్రమాలతో పాఠశాల ఆవరణమంతా ఆహ్లాదంగా మారింది. కార్యక్రమంలో స్కూల్ చైర్మెన్ మహమ్మద్ జహీరుద్దిన్, కరస్పాండెడ్ మహమ్మద్ ఆలియోద్దిన్, ఉపాధ్యాయులు లావణ్య, పుష్పలత, అనూష, ఇర్ఫాన, వాజీద్, మహిపాల్, రాజేష్, ఆంజనేయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

పెద్దమ్మతల్లి ఆలయానికి 16 స్తంభాల వైరు ఏర్పాటు



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయానికి కరెంటు సరఫరా లేదు. ఆదివారం పెద్దమ్మతల్లి బోనాల ఉండటంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌ను యాదవ సోదరులు మర్యాదపూర్వకంగా కలిసి ఆలయానికి కరెంట్ లేదనే విషయాన్ని తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన తన ట్రస్టు ద్వారా 16 స్తంభాల వైరును ఆలయానికి వేయించారు. ఉప్పల వెంకటేష్‌కు యాదవసోదరులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, కృష్ణయ్య, శరత్‌చంద్ర, అశోక్ గౌడ్, ఆంజనేయులు, మల్లేష్, సత్తి రెడ్డి, చెన్నారెడ్డి తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని లింగరావుపల్లికి చెందిన చెన్నమోని జంగయ్య ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఇమ్రాన్ విషయాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మె న్, మండల మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌కు తెలిపారు. వెంటనే స్పందించిన ఆయన బాధిత కుటుంబానికి తక్షణసాయంగా తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.3 వేల ఆర్థికసాయాన్ని అందించారు. మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ మాజీ వార్డ్ నెంబర్ యాదయ్య వార్డ్ నెంబర్ మహేష్ బీఆర్ఎస్ అధ్యక్షులు యాదయ్య నాయకులు పాల్గొన్నారు..

సొంత డబ్బులతో జీపీ ట్రాక్టరుకు మరమ్మతులు

- 6 నెలలుగా పని చేయని గ్రామ పంచాయతీ ట్రాక్టర్
- మేడిచెట్టు తండా గ్రామపంచాయతీ యువనాయకులు

నవతెలంగాణ-బొంరాస్‌పేట్

మండలంలోని 6 నెలలుగా మేడిచెట్టు తండా గ్రామ పంచాయతీలో ఉన్న ట్రాక్టర్ పనిచేయకుండా పాడయింది. దీంతో గ్రామంలో చెత్తతో సమస్య ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

గమనించిన తండా యువకులు వినోద్, రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జు న్, రవినాయక్ మాజీ ఎంపీటీసీ సూచన మేరకు సొంత నిధులతో ట్రాక్టర్ రిపేర్ చేయించారు. కార్యక్రమంలో తండా నాయకులు తుల్జానాయక్, గమ్యానాయక్, నౌషి నాయక్, భాస్కర్‌నాయక్ గోపాల్‌నాయక్, రమేష్ నా యక్, గోపాల్ నాయల్, లక్ష్మణ్,రాజు, బాలు పాల్గొన్నారు.

విహహ వేడుకలో మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని ఆదివారం పడమటి తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కృష్ణనాయక్ అన్న కుమారుని వివాహ వేడుకకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, మండల మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కృష్ణనాయక్, పాండు నాయక్, కటికెల శేఖర్ యాదవ్, కొర్ర తావుర్యనాయక్, క్రిష్ణ నాయక్, రవి నాయక్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

అమృత ధారలు

సాహితీవనంలో విరబూసిన పరిమళాల గులాబి
తెలంగాణ మట్టిలో మొలకెత్తిన క్రాంతి విత్తనం
మహావృక్షమై నలుదెసలా పరిఢవిల్లిన
పచ్చని పత్ర హరిత తెలంగాణ మాగాణం
తరతరాల బూజు దులిపిన చైతన్య ఉద్గారం
నా తెలంగాణ కోటి రతనాల వీణ
నినదించి తెలంగాణ నిలువెల్లా ఆవహించిన ధిక్కారస్వరం
సాహితీ మథనంలో ప్రభవించిన
అగ్నికీలల విద్యుత్తు
బానిసత్వశృంఖలాల్ని భస్మంచేసిన దాశరథి విద్యుత్తు
పసిపాపల నిదుర కన్నుల్లో జనించే ఉషస్సు
అన్నార్తులు అనాథలుండని
మానవాళిపై చిలకరించిన తేజస్సు
జైలు గోడల భయంకర ఒంటరి తపోదీక్షలు
నిద్రాణ మనస్సుల మేల్కొలిపే క్రాంతి రేఖలు
బ్రతుకు వీణపై మ్రోగిన సాహితీ సమ్మోహన రాగాలు
ప్రతి మదినీ పరవశింపజేసే మధుర గీతాల సుధలు
గుండెల్ని మండించే దాశరథి భావోత్పాతాలు
ఎందరెందరో్నో కదిలించి
కార్యోన్ముఖుల్ని చేసిన జీవన తత్వాలు
రాచరికం రావణకాష్టాల్ని దునుమాడిన
మీ కలం బలం
వేయి వెలుగులదివ్వెల్ని వెలిగించిన
మీగళంలోని సంరంభం
దాశరథి "తెలంగాణ" పూదోటలో విరిసిన రంగుల హరివిల్లులు
అస్తిత్వపునాదుల్ని పాతిన శాశ్వత ప్రమాణాలు
మానవుడే మహోన్నతుడన్న మీదివ్య సందేశం
కవిత్వ సాగరంలో దాశరథి కలం
కవ్వం చిలికిన అమృత ధారలు
భవిష్యత్ తరాలకొక మార్గనిర్దేశక మంత్రోపదేశం


(దాశరథి జయంతి ఉత్సవాల నేపథ్యం)
లక్ష్మణ్ గౌడు
9704930509

మరమ్మతులకు నోచుకోని మంజీరా రోడ్డు





- అడుగడుగునా గుంత
- నిత్యం ప్రమాదాలు
- చెరువులను తలపిస్తున్న గుంతలు
- స్పందించని అధికారులు
- రోడ్డుకు మరమ్మతులు చేయాలి
- స్థానికుల వినతి



నవతెలంగాణ-చందానగర్

అఫీజ్‌పెట్ డివిజన్ పరిధిలోని చందానగర్ జీహెచ్‌ఎంసీ ఆఫీస్‌కి 20 అడుగుల దూరంలో మంజీరా రోడ్డు గుంతల మయంగా మారింది. ఈ రోడ్డంతా అడుగు ఒకటి చొప్పున గుంతలు పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిని కలుగజేస్తుంది. మంజీరా రోడ్డు నుంచి వెళ్లాలంటేనే వామ్మో! ఆ రోడ్డు గుండా వెళ్లాలా..? అనే భయాందోళనతో స్థానికులు ఉన్నారు. రోడ్లపై వర్షం నీరు నిలవడంతో ఎక్కడ గుంత ఉందో ఎక్కడ లేదో తెలియక ప్రయాణికులు ప్రమాదాల్లో గురవుతున్నారు. చిత్తడి చిత్తడిగా మారిన రోడ్లపై నడిపిన కార్లు, ఆటోలు రిపేర్లతో షెడ్డు పాలవుతున్నాయి. చిన్నపాటి వర్షానికి గుంతల్లో నీరు నిండి చెరువులను తలపిస్తున్నాయి. దీన్ని గుర్తించని వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించడం ప్రయాణికులకు సాహసంగా మారింది. కనీసం మరమ్మతులైనా చేయాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపినా ఎవరూ స్పందించడం లేదు. దీంతో రోజు రోజుకూ ఆ రోడ్డంతా ధ్వంసం కావడంతో వాహనాదారులకే కాదు పాదాచారులకూ తీవ్ర ఇబ్బందిగా మారుతున్నది. అసలే వర్షాకాలం కావడంతో చినుకు పడితే చిత్తడే అన్న చందంగా మంజీర రోడ్డు పరిస్థితి మారుతుంది. వృద్ధులకు, చిన్నపిల్లలకు, గర్భిణులకు నడక ఈ రోడ్డుపై తీవ్ర ఇబ్బందిని కలగజేస్తుంది. మై హోమ్ జువెలరీ ముందు ఒక చిన్న చెరువును తలపించేలా ఈ మంజీర రోడ్డు మారింది. పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలిపినా ఆ రోడ్డును పట్టించుకనే నాథుడే కరువయ్యాడని స్థానికులు తెలిపారు. అధికారులు కనీసం స్పందించకపోవడంతో మరమ్మతులకు నోచుకోని మంజీరా రోడ్డు గురించి ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.